# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 47 శుక్రవారం 27.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## రాష్ట్రంలో 40వేల గృహాలకు రూఫ్‌టాప్ సోలార్

### మండలానికో ఫైలట్ గ్రామం ఎంపికను పరిశీలిస్తాం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్:తెలంగాణ కెరటం:గృహోపయోగ, వ్యవసాయ సేవల సోలరైజేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాల్లో ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టును చేవట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మండలానికి ఒక గ్రామాన్ని ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీనిచ్చారు. సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి బదులిచ్చారు. గహోపయోగ రూఫ్ టాప్ సోలరైజేషన్ కింద పీఎం సూర్యఘర్ మఫ్ట్ బిజిలి యోజనతో కలిపి మొత్తం 40, 349 గృహాలకు 2కేవీ సామర్థ్య రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. వ్యవసాయ సేవల సోలరైజేషన్ కింద 16,708 పంపుసెట్లకు సోలార్ సదుపాయం కల్పించినట్టు తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టంకు కేంద్రప్రభుత్వం 60వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అంతకుముందు సభలో భట్టి మాట్లాడుతూ, నియోజకవర్గానికి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పిందన్న సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎప్పుడూ అలా చెప్పలేదనీ, సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి సభను తప్పుదోవపట్టిస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## ఇరాన్ సుప్రీం లీడర్ గా ఉండమన్నారు: ట్రంప్



హైదరాబాద్: తెలంగాణ కెరటం: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయతొల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ సుప్రీం లీడర్?గా తనను బాధ్యతలు తీసుకోవాలని ఇరాన్ కోరిందని, అయితే తాను ఆ ప్రతిపాదనను తిరస్కరించానని ట్రంప్ తెలిపారు. అమెరికాతో ఎలాంటి శాంతి చర్చలు జరపడం లేదన్న ఇరాన్ వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. ఇక ఇరాన్‌పై జరిగిన ఆపరేషన్‌ను సైనిక విధ్వంసంగా అభివర్ణించి ట్రంప్.. యుద్ధంలో అమెరికా విజయం సాధించిందని పునరుద్ఘాటించారు.



## భద్రాద్రికి మహర్దశ

### అభివృద్ధి కోసం ₹351 కోట్లు విడుదల

- ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ
- మరో హామీ నిలబెట్టుకున్న సీఎం రేవంత్
- రేపు రాములోరికి రేవంత్ పట్టు వస్త్రాలు సమర్పణ
- వివరాలు వెల్లడించిన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్

4

భద్రాచలం దేవస్థానం, పట్టణ సమగ్ర అభివృద్ధికి సర్కారు ముందడుగు వేసింది. దేవాదాయ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, భద్రాచలం పునరాభివృద్ధి పునరుజ్జీవన కార్యక్రమాల కోసం మొదటి దశలో భాగంగా ₹351 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు.

తెలంగాణ కెరటం:

మార్కాపురంలో మృత్యుఘోష



## బస్సుకు.. మంటలు

### అగ్నికీలల్లో 14 మంది దహనం

ఏపీలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద గురువారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో 14మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. టిప్పర్ డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయి. బస్సు పూర్తిగా కాలిపోయింది. తెల్లవారుజామున ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నప్పుడు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్ ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. యాక్సిడెంట్ జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులున్నట్టు తెలుస్తోంది . తెలంగాణలోని జగిత్యాల నుంచి ప్రకాశం జిల్లాలోని పామూరు వైపు బస్సు వెళ్తోంది. చాలా మంది ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే మంటలు చుట్టుముట్టాయి. కొందరు సాహసించి బస్సు కిటికీలను పగులగొట్టి ప్రాణాలతో బయటపడగా, లోపల చిక్కుకున్న 14మంది సజీవదహనం అయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే బస్సు కాలిపోయింది తీవ్రంగా గాయపడిన వారిని మార్కాపురం, గుంటూరు ఆస్పత్రులకు తరలించారు.

**ప్రమాదంపై బస్సు డ్రైవర్‌ను విచారించగా తన వాహనం స్టీరింగ్ స్ట్రక్ అయ్యిందని చెప్పినట్లు అధికారులు తెలిపారు. పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో బస్సు వెళ్లడంతోనే ప్రమాదం జరిగిందని భావిస్తున్నామని అన్నారు. పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆస్పత్రికి తరలించారు.**

తెలంగాణ కెరటం:

- క్షణాల్లో రెండు వాహనాలు అగ్నికి ఆహుతి
- మృత్యువుతో పోరాడుతున్న మరో ఐదుగురు
- బస్సు నుంచి క్షేమంగా బయటపడ్డ 10 మంది ప్రయాణికులు
- బాదితులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పలువురు మంత్రులు

2

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

మృతుల కుటుంబాలకు ₹2లక్షల పరిహారం

**సీఎం రేవంత్ సంతాపం**

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

**దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన సీఎం చంద్రబాబు, డీప్యూటీ సీఎం పవన్**

### నలుగురు పోలీసు అధికారుల బృందంతో సిట్ ఏర్పాటు..

మార్కాపురం రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికుల మరణంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతున్న సాయంపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. అసలు ప్రమాదం ఎలా జరిగింది. అక్కడ ఏం జరిగిందో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని చెప్పారు.

## సలేశ్వరం జాతరకు పూర్తి ఏర్పాట్లు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): నల్లమల అటవీ ప్రాంతంలో ఏడాదిలో కేవలం మూడు నాలుగు రోజులు మాత్రమే దర్శనమిచ్చే సర్లేశ్వరం రామలింగేశ్వర స్వామి జాతరకు సంబంధించి ఏర్పాట్లు అధికార యంత్రంగా ముమ్మరం చేసింది ఏప్రిల్ 1 నుంచి 3వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. నల్లమల లో దట్టమైన అడవి ప్రాంతంలోని లోయలో వెలసిన రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. స్వామివారి దర్శనానికి భక్తులకు త్రాగునీరు, రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు

## నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ మల్కమామిడి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గురువారం నూతన సిసి రోడ్డు పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతమ్మ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సంతోష్, డిప్యూటీ సర్పంచ్ జీవన్ రెడ్డి, అడిగిన వెంటనే రోడ్డు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్, వార్డు మెంబర్ బుచ్చమ్మ వార్డు మెంబర్ అంజి, మాజీ వార్డ్ మెంబర్ ఓంకారం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అంజి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో మృత్యుఘోష



# బస్సుకు.. మంటలు

## అగ్ని కీలల్లో 14 మంది దహనం

- క్షణాల్లో రెండు వాహనాలు అగ్నికి ఆహుతి
- మృత్యువుతో పోరాడుతున్న మరో ఐదుగురు
- బస్సు నుంచి క్షేమంగా బయటపడ్డ 10 మంది ప్రయాణికులు
- బాదితులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పలువురు మంత్రులు

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**
మృతుల కుటుంబాలకు ₹2లక్షల పరిహారం

**సీఎం రేవంత్ సంతాపం**
మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



మార్కాపురం జిల్లాలో తెల్లవారుజామునే పెనువిషాదం చోటుచేసుకుంది. రాయవరం సమీపంలోని పలకల క్వారీల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 14మంది ప్రయాణికులు మంటలకు ఆహుతయ్యారు. తెలంగాణలోని జగిత్యాల నుంచి పామూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను అత్యంత వేగంతో ఢీకొట్టడంతో ఈ ఘోరం చోటుచేసుకుంది. ఉదయం 6 గంటల నుంచి 6:30 గంటల మధ్య బస్సు పలకల క్వారీల మలుపు వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ధాటికి బస్సుతో పాటు టిప్పర్‌లోనూ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. బస్సు ముందు భాగంలో ఉన్న సుమారు 10 మంది ప్రయాణికులు ప్రాణాపాయం నుంచి తప్పించుకోగా.. వెనుక సీట్లలో ఉన్నవారు మంటలధాటికి బయటకు రాలేక బస్సులోనే కాలి బూడిదయ్యారు.

**14 మృతదేహాల వెలికితీత..**


బుధవారం సాయంత్రం 5.30 గంటలకు తెలంగాణలోని జగిత్యాల నుంచి పామూరుకు బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో చీమకుర్తి నుంచి కంకర లోడ్‌తో మార్కాపురం వైపు టిప్పర్ వస్తుండగా ఉదయం 6 గంటల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను బస్సు నుంచి వెలికి తీశారు.

## అతివేగమే శాపమా?

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. టిప్పర్ డ్రైవర్ మితిమీరిన వేగంతో నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. క్వారీల మలుపు వద్ద వేగాన్ని నియంత్రించలేక నేరుగా టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలిపోయింది. టిప్పర్ డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక సమాచారం. ప్రమాద వార్త తెలియగానే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే బస్సు, టిప్పర్ పూర్తిగా దహనమయ్యాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగనున్నట్టు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం అనంతరం ఘటనాస్థలిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలను అధికారులతో కలిసి ఆరా తీశారు. అదే విధంగా క్షతగాత్రులను తక్షణమే వైద్యసేవలకు తరలించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.




## ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి




మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని మోదీ స్పందించారు. ఈ విషాద ఘటనపై ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు. "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (PMNRF) నుంచి ₹2 లక్షల చొప్పున, గాయపడిన వారికి ₹50వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) 'ఎక్స్'లో వెల్లడించింది.

## ప్రమాదంపై స్పందించిన గవర్నర్



బస్సు ప్రమాదంపై గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కావడం తీవ్ర బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని గవర్నర్ అధికారులను సూచించారు.

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..



మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్య పెరగనుందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.


తెలంగాణ కెరటం:

## సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..




మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మృతి చెందడం.. కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళుతున్న నేపథ్యంలో ప్రమాదంలో మృతి చెందిన వారు.. గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందేలా చూడాలని ఆదేశించారు.

## డిప్యూటీ సీఎం పవన్ విచారం



రోడ్డు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాల గురించి జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఆపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మంత్రి లోకేష్ సంతాపం..



బస్సు ప్రమాదంపై మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తీవ్రంగా కలచివేసిందని బాధపడ్డారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అన్నారు.

## మంత్రులు సానుభూతి..

బస్సు ప్రమాదంపై మంత్రులు అచ్చెన్న, నిమ్మల రామానాయుడు, డీఎస్‌బీవీ స్వామి, ఆనం, టీజీ భరత్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి, వల్లా శ్రీనివాసరావు, గొట్టిపాటి రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## కంట్రోల్ రూమ్ నంబర్లు..

బస్సు ప్రమాదంపై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు 6304285613, 9985733999, 7989537285, 9703578434

# మున్సిపల్ కేంద్రంలో సీతారాముల కల్యాణోత్సవం

## – ఎమ్మెల్యే జిఎంఆర్ ఎంపీ రఘునందన్ కి ఆహ్వానం
## – మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ గారు



తెలంగాణ కెరటం మార్చి 26 పటాన్ చెరువు ప్రతినిధి మండల కేంద్రమైన గుమ్మడిదల మున్సిపాలిటీలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఈ వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావుని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. లోకక్షేమం కోసం నిర్వహించే ఈ పవిత్ర క్రతువుకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రజాప్రతినిధులు ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పడమటి లక్ష్మారెడ్డి వెంకట్రాం రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# సూర్యాపేట లో వెయ్యి సంవత్సరాల జ్యోతిర్లింగ దర్శనం

## – పెద్ద ఎత్తున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26. సూర్యాపేట జిల్లా వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగ దివ్య దర్శనం ను సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. భారతదేశంలోని జ్యోతిర్లింగాల్లో మొదటిదైన వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని గజని మహ్మద్ ధ్వంసం చేసిన తరువాత అందులోని మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని అగ్ని హోత్రి బ్రాహ్మణులు గోప్యంగా దాచి నేటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగం నేటి వరకు మన కళ్ళకు అందనిది. జ్యోతిర్లింగాలను సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవ వ్రత్ జి, సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ అదృష్టాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్య నారాయణ,చలమల్ల నరసింహ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్, బుద్ధ బిక్షపతి, సందీప్ బాణాల శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్ భరద్వాజ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 500 ఏళ్ల చరిత్ర కలిగిన మాచా రెడ్డి వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధర తకు చేయూతనివ్వండి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: కామారెడ్డి జిల్లా మాచా రెడ్డి మండలం మాచా రెడ్డి గ్రామంలోని సుమారు 500 ఏళ్ల నాటి పురాతమైన శ్రీకృష్ణుడి ఆలయం నేడు సరైన ఆదరణ లేక విలవిల పోతుంది అత్యంత మహిమ గల ఈ క్షేత్రంలో



ధ్వజస్తంభంలేకపోవడం భక్తులకు కలిసివేస్తుంది గతంలో యువతతో కలిసి ఆలయాన్ని శుభ్రం చేసినప్పటికీ శాశ్వత పునరుద్ధీకరణకు మరియు ధ్వజస్తంభ ఏర్పాటుకు దాతల సహాయం ఎంతో అవసరం మన పూర్వీకులు అందించిన ఈ అధ్యాత్మకమైన సంపాదన కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది దాతలు ఆధ్యాత్మిక చింతన గల వారు స్పందించి ఈ పుణ్య కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము దయచేసి ఒక్కసారి కృష్ణుడి మందిరాన్ని స్వయంగా దర్శించుకుని మన పురాతనమైన దేవాలయం కమన సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం ఇట్లు మీ ఎర్రోళ్ల నరేష్ ( కృష్ణ భక్తుడు ) గ్రామం :మాచారెడ్డి 9912890421

# నెల 29వ తారీకు రోడ్లమీద నివసిస్తున్న చిన్న పిల్లలకు వృద్ధులకు దుస్తులు పంపిణీ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: కామారెడ్డి పట్టణంలో సైన్యసేన ఆధ్వర్యంలో ఈ నెల 29వ తారీకు రోడ్లమీద నివసిస్తున్న చిన్న పిల్లలకు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడానికి సంకల్పం తీసుకున్నాము. ఎందుకంటే వారు మురికి బట్టలతో ఉండి వాళ్లు మనలాగా మనుషులు కావున మురికి బట్టలతో రోగాల పాలు కాకుండా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది అందుకని నా వంతు సహాయం గా వారికి దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుంది. మీ ఎర్రోళ్ల నరేష్.

# లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న ధర్మారం మండల కి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు : ధర్మపురి సిఐ :రామ్ నర్సింహారెడ్డి




తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 26 జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశం లో ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ ధర్మారం మండలానికి చెందిన కట్ట రమేష్, కళ్ళెం నరేందర్ అను వ్యక్తులు మా అవసరం -- మీ అదృష్టం అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా లక్కీ డ్రా నిర్వహిస్తూ, అందులో గెలిచిన విజేతలకు పలు బహుమతులు అని ప్రకటిస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి, ప్రజల దగ్గర నుంచి ఒక్కో కూపన్ రూ.2016/- వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారనే సమాచారం మేరకు వారిని ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలోని వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు తెలియపర్చినారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి, ప్రజల నుండి మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తిసుకోబడును.ప్రజలు ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగలరు తెలియపరచారు . ఈ సమావేశం లో సిసిఎస్ సిఐ ఎం. శ్రీనివాస్, పి. ఉదయ్ కుమార్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జూదం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది - అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

**నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూద స్థావరంపై మెరుపు దాడి: ఏడుగురు పట్టివేత**

**జిల్లాలో అక్రమ పేకాట స్థావరాలపై నిఘా కొనసాగుతోంది - చట్టపరమైన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: జూదం అనేది కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే సామాజిక మహమ్మారి. బానిసలైతే, అది అప్పుల ఊబిలోకి నెట్టి, దారుణమైన పరిణామాలకు దారితీస్తుంది. ఇటువంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉ తమ భవిష్యత్తుకు బలమైన పునాది కార్యక్రమాలు నిర్వహించే వారిపై నిరంతరం చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" చంద్ర ఐపిఎస్ స్పష్టం చేశారు. నస్రుల్లాబాద్ నస్రుల్లాబాద్ గ్రామంలో అక్రమంగా జూదం సమాచారం మేరకు, ఎస్సై పి. రాఘవేంద్ర మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో వ్యక్తులను పోలీసులు అదుపులోకి 9,280 నగదుతో పాటు, ఏడు మొబైల్ ఫోన్లు




క్షణికానందం కోసం జూదానికి చివరికి ఆత్మహత్యల వంటి ప్రజలు, ముఖ్యంగా యువత ండి, బాధ్యతాయుతమైన పౌరులుగా వేసుకోవాలి. చట్ట వ్యతిరేక నిఘా కొనసాగుతుందని, ఎవరైనా అని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిర్వహిస్తున్నట్లు అందిన ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జూదం ఆడుతున్న ఏడుగురు తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. మరియు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని పోలీస్ శాఖ కోరుతోంది. అక్రమ కార్యకలాపాల గురించి వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డైల్ 100 కు ఫోన్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.పిఆర్ఓ ( పోలీసు శాఖ -- కామారెడ్డి ).

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు: జిల్లాలో ఒకే రోజు 384 మందికి కోర్టు శిక్షలు -జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: 31 మందికి ఒక రోజు జైలు శిక్ష, 04 మందికి 5 రోజుల జైలు శిక్ష, 02 మందికి 7 రోజుల జైలు శిక్ష, రూ.3,94,500 జరిమానా విధింపు మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం -- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులు పెద్ద సంఖ్యలో పట్టుబడ్డారు. ఈ క్రమంలో, మొత్తం 384 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. వీరిలో 31 మందికి ఒక రోజు జైలు శిక్ష, 04 మందికి 5 రోజుల జైలు శిక్ష, 02 మందికి 7 రోజుల జైలు శిక్ష విధించబడింది. మిగిలిన వారికి కలిపి మొత్తం రూ.3,94,500 జరిమానా విధించబడింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై



ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి మరియు ఇటువంటి బాధ్యతారాహిత్యపు చర్యలను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా తోటి ప్రయాణికులు మరియు పాదచారుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే చర్య అని తీవ్రంగా హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దని ఆయన సూచించారు. ఒక వ్యక్తి చేసే చిన్న పొరపాటు వల్ల అనేక కుటుంబాలు తమ ఆధారస్తంభాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మీ భద్రతే మా లక్ష్యం" అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు నిజమైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన

## –కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా,జిల్లా డిసిసి సభ్యులు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: హైదరాబాద్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలోని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా,కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు.రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, సబ్బాని హరికృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బండారి శ్రీకాంత్, ఉన్నారు.



# భద్రాద్రికి.. మహర్దశ!

## అభివృద్ధికి ₹351 కోట్లు విడుదల

- ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ
- మరో హామీ నిలబెట్టుకున్న సీఎం రేవంత్
- రేపు రాములోరికి రేవంత్ పట్టు వస్త్రాలు సమర్పణ
- వివరాలు వెల్లడించిన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్





**తెలంగాణ కెరటం:** భద్రాచలం దేవస్థానం, పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర సర్కారు భారీ ముందడుగు వేసింది. దేవాదాయ శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, భద్రాచలం పునరాభివృద్ధిపునరుజ్జీవన కార్యక్రమాల కోసం మొదటి దశలో భాగంగా రూ.351 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది భద్రాచలం పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం వెలువడటం విశేషం. ఈ ప్రక్రియలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిరంతర పర్యవేక్షణ, కృషి కీలక పాత్ర పోషించాయి. ఆమె తీసుకున్న ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు వేగంగా ఆమోదం పొందగా.. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది.

### మూడు దశల్లో అమలు..

మొదటి దశలో గోదావరి ఘాట్ విస్తరణ, ఆధునిక వసతులతో అభివృద్ధి, ఆలయ సముదాయం విస్తరణ, పరిసర ప్రాంతాల సదుపాయాల మెరుగుదల వంటి ప్రధాన పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం గోదావరి ఘాట్‌కు రూ.75 కోట్లు, ఆలయ సముదాయానికి రూ.180 కోట్లు, పరిసర అభివృద్ధికి రూ.96 కోట్లు కేటాయించారు. మొత్తం మూడు దశల్లో అమలు కానున్న ఈ ప్రాజెక్టులో రెండో దశలో కాపా రామలక్ష్మమ్మ భూమిలో రూపాంతరాత్మక అభివృద్ధి, మూడో దశలో భద్రాచలం పట్టణ సమగ్ర అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.586 కోట్లుగా అంచనా వేయబడింది.

అగమ శాస్త్రాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టబడతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనుల అమలును రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ.. నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించింది. హర్షం వ్యక్తం చేసిన మంత్రి ఈ ఉత్తర్వుల పట్ల మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తంచేశారు.. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, భద్రాచలం క్షేత్ర వైభవాన్ని మరింత అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో పర్యాటక రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుతుందని తెలిపారు. ఈ నిర్ణయం భద్రాచలం అభివృద్ధి చరిత్రలో కీలక మలుపుగా నిలుస్తూ, ప్రాంతానికి నిజమైన మహర్దశకు నాంది పలుకుతోంది.

### రేవంత్ రెడ్డిది పెద్ద మనసు: తుమ్మల నాగేశ్వరరావు

శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం లోని మిథిలా కల్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు.

### రామయ్యకు రేవంత్ పట్టు వస్త్రాలు..

అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు.

### భక్తులకు సౌకర్యానికి ఏర్పాట్లు..

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

# గిరిజనుల పునరావాసానికి ప్రభుత్వం ముందడుగు చెక్కుల పంపిణీ





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని గిరిజనుల పునరావాసానికి ప్రభుత్వం ముందడుగు పడింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వుల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల అభివృద్ధి అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణను సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వులోని గిరిజన గ్రామాలకు చెందిన కుటుంబాలకు పునరావాస సంకల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది అందులో భాగంగా మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన మొత్తం 417 గిరిజన కుటుంబాలకు పునరావసం కల్పించే దిశగా ముందడుగు పడింది. అసెంబ్లీ కౌన్సిల్ హాల్లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కొండ సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సమక్షంలో 1400 గిరిజన కుటుంబాలకు 15 లక్షల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ అమ్రాబాద్ అడవుల్లో శతాబ్దాలుగా ప్రకృతితో మమేకమై జీవిస్తున్న గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి వెలుగులో నింపడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో అటవీ వన్యప్రాణి సంరక్షణ కు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పరిపాలన నిర్ణయం కాదని, చారిత్రాత్మక సామాజిక–పర్యావరణ సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. గిరిజన కుటుంబాలను స్వచ్ఛందంగా పునరావాసం చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పులులు సహా వన్యప్రాణులకు ఆ సహజ ఆవాసాలు తిరిగి లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా గిరిజనుల అభీష్టం మేరకే జరుగుతోందని చెప్పారు. వారి ఎంపిక ప్రకారం రెండు విధాలుగా సహాయం అందిస్తున్నారు: 160 కుటుంబాలకు ఒక్కొక్కరికి ?15 లక్షల నగదు పరిహారం 257 కుటుంబాలకు నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక గృహ వసతితో పాటుగా 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తున్నామని తెలిపారు.. సార్లపల్లి, కుడిచింతలబైలు, తాటిగుండాలపెంట, కొల్లంపెంట గ్రామాలకు చెందిన కుటుంబాల అభివృద్ధికి మొత్తం ?62.55 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ?24 కోట్లు నగదు పరిహారం కోసం, ?38.55 కోట్లు గృహ వసతి కోసంవినియోగిస్తున్నామన్నారు. బచారం వద్ద ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. “ఇది కేవలం ఇళ్ల మార్పిడి కాదు… జీవన మార్పిడి” అని మంత్రి స్పష్టం చేశారు. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూమి కూడా కల్పించనున్నట్లు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, అంగన్‌వాడీలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేస్తామని తెలిపారు. నగదు పరిహారం కింద ఇచ్చే ?15 లక్షలు దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరించబడుతుందని, పులులు సహా వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. పులుల సంఖ్య పెంపుకు కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బచారం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీని అన్ని మౌలిక వసతులతో మోడల్ గ్రామంగాతీర్చిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్లు, రైతు వేదికలు వంటి అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులో ఉంటాయని తెలిపారు. పీసీసీఎఫ్ డా. సువర్ణ మాట్లాడుతూ, ఈ పునరావాసం అటవీ సంరక్షణకు కీలకంగా మారుతుందని చెప్పారు. గిరిజనుల అభివృద్ధి, వన్యప్రాణి సంరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా అటవీ సంరక్షణకు కూడా దోహదపడే సమగ్ర కార్యక్రమంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీ కృష్ణా, రాజేష్ రెడ్డి, పీసీసీఎఫ్( వైల్డ్ లైఫ్) వినయ్ కుమార్, సీసీఎఫ్(కాంపెయిన్) క్షితిజ, సీఎఫ్ సునీల్ హిరామత్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, రంగారెడ్డి డి ఎఫ్ ఓ రోహిత్ గోపిడి గారు, నాగర్ కర్నూల్ డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు..

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 129వ జయంతి కరపత్రాల విడుదల



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 26): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 119 వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బుక్కాపురం మహేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావు గారు అన్నగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు అని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరంలో దుర్గా పాల్గొని దేశానికి సేవలు అందించిన ఆయన స్వాతంత్ర అనంతరం కూడా సామాజిక న్యాయం సాధనలో అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా వ్యవసాయం, రక్షణ, కార్మిక, రంగాలలో ఆయన చేసిన సేవలు దేశాభివృద్ధికి కీలకంగా మారాయని ముఖ్యంగా పేదలు, దళితులు, సమాన హక్కుల పొందేలా చేసిన కృషి నేటికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. రమానత్వం సామాజిక న్యాయం అనే అంశాలతో ఆయన నడిచిన మార్గం ప్రతి ఒక్కరు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 5న జరగనున్న డాక్టర్ బాబు జగజీవన్ రావు 119వ గారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో పూలమాలలతో నివాళులు ప్రముఖుల ప్రసంగాలు, సామాజిక చైతన్య, కార్యక్రమాలు నిర్వహించినట్లు నడిచారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న మాదిగ సోదరులు ఉప కులాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి మోతే రాజు, ఉపాధ్యక్షులు జానకమ్మ, రాజగోపాల్, సురేష్, గౌరవ సలహాదారు కొయ్యల శ్రీనివాస్, సౌటా వెంకటేష్, చౌట కాసిం, న్యాయవాది మస్తాన్, కుమ్మ బుచ్చిరావును ఆకారపు, చంద్రయ్య, ఎలిమినేట్ శంకర్, అంజి, వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతి వేడుక నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహా



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గీతా పనివారాల సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మం బిక్షం మాజీ ఎంపీకి గురువారం 15వ వర్ధంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మీనాచారి భవన్ లో బొమ్మగాని ధర్మం భిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ వారు మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షం గారు, చేసిన పోరాటాలు స్వతంత్రానికి పూర్వం సూర్యాపేటలో నిరుపేద విద్యార్థులకు హాస్టల్ ను ప్రారంభించి, విద్యానందించిన విద్యావేత్తగా పేరుగాంచారు, నిరుపేదలు విద్యకు దూరమైతున్న తరుణంలో విద్యను అందించాలని విద్య వ్యవస్థలను నిర్మించడం జరిగిందని, ఆనాడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజల మనుమలు పొంది సూర్యాపేట నుండి నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారని, తదనంతరం రెండు పర్యాయాలు ఎంపిక గెలుపొందారు, ఆనాడు క్లోరైడ్ బాధితుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్మించి ఫ్లోరైడ్ సమస్యను తగ్గించే వరకు అలిపెరగని ఉద్యమాలు నిర్మించిన ప్రదాత ప్రజా పోరాటాలు ఊపిరిగా జీవితం కొనసాగించిన మహానేత కామ్రేడ్ బొమ్మ గాని ధర్మం బిక్షం గారు అని అన్నారు. అనేక పోరాటాలు ద్వారా ఉద్యమాలు నిర్మించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతాము అని ఏం బాల నరసింహ అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనిమారాల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్వకుంట్ల కేశవ గౌడ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, మారేడు శివశంకర్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం జిల్లా నాయకులు రామన్ గౌడు, సురేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, కేసు మల్ల శివకృష్ణ, అనంత శ్రీనివాసులు, కపిలవాయి గోపి చారి దాంగట్ల వెంకటస్వామి, ఈర్ల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు,

# కిషన్ రావు పేట గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా పూదరి రాజేందర్



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 26 రాష్ట్ర భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో గురువారం భారస నూతన గ్రామ కమిటి ని మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ నేతృత్వంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గా పూదరి రాజేందర్ ను,యువత అధ్యక్షులు గా తరాళ్ల శేఖర్, గ్రామ ప్రధాన కార్యదర్శి మోకేనపెల్లి సాగర్,ఉపాధ్యక్షులు గా గౌరు తిరుపతి, లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ చల్లూరి రామచందర్ గౌడ్ జుపాక కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోందని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ,కేవలం వారి అభివృద్ధి కోసమే అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన ప్రతిఫలం అందిస్తారని,2029 ఎన్నికల్లో తిరిగి రాష్ట్రం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటారని తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండలనికాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూగల సత్యం,పెద్దూరి భరత్, బాలసాని సత్యం, కొప్పుల సురేష్, కుమ్మరి వెంకటేష్,నైనాల అజయ్,ఇట్టాం నర్సయ్య,మెరుగు కొమురయ్య,భోగే రాజయ్య,అల్లునూరి సతీష్,వనపర్తి శ్రీనివాస్,పిట్టల నాగరాజు,మోకేనపెల్లి బాబు,ఇట్టాం తిరుపతి, కళ్ళు నారాయణ,కండ్లే మధుకర్,పులి రమేష్,ప్రశాంత్,ఢాంక రాజేందర్, ఎదునూరి చందు, కంచెట్టి రాజేందర్ ,భోగే ప్రేమ్ సాగర్, మహేందర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిబిపేట్ మండల్ కోనాపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని బిబిపేట్ మండల్ కోనాపూర్ గ్రామానికి చెందిన చెందిన బీజేపీ, బిఆర్ఎస్, నాయకులు ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో బీజేపీ,బిఆర్ఎస్, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ, బిఆర్ఎస్,పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పార్టీ యువకులు,రేవంత్ రెడ్డి పాలన బాగుందని అది చూసి మేం పార్టీలో జాయిన్ అవుతున్నామని తెలిపారు,టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, కాంగ్రెస్ నాయకులు, సాయిబాబా, అరుణ్ గౌడ్,పార్టీలో చేరిన వాళ్లు, సిహెచ్ ప్రదీప్ గౌడ్, స్వామి, రాజు, జి స్వామి, శల్వి గౌడ్, కే స్వామి, ఉన్నారు.

## సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు

**-డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంప ప్రసాద్ కు సన్మానం**
**-కామారెడ్డి రక్తదాత సమూహం ఆధ్వర్యంలో**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన గంప ప్రసాద్ ను రక్తదాతల సమూహ సభ్యులు సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,అధ్యక్షులు జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు వస్తుందని,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా గంప ప్రసాద్ ఎన్నో రక్తదాన సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేయడం కోసం పనిచేయడం జరిగిందని, సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులకు రాజకీయ పదవులు రావడం అభినందనీయమని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తాను.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్ష వెంకటరమణ, సలహాదారులు జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

## గురువారం రోజున కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించి , నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గృహ ప్రవేశానికి పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లను వచ్చేనెల 6వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల మల్లవ్వ శివ, పెద్దోళ్ల చంద్రకళ, పెద్దవ్వ, కవితలు నిర్మించుకుంటున్న ఇళ్లను నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారిని ఎత్తుకొని ప్రేమగా ఆప్యాయంగా పలకరించారు.అంగన్వాడి కేంద్రంలోని మెనూ ను పరిశీలించడం తో పాటు స్టోర్‌రూమ్ ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే గుడ్ల బరువు, నాణ్యతను కూడా తనిఖీ చేసి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరాన్ని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, అడిల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫర్నిచర్ రంగంలో యువతకు మరో మంచి అవకాశం-అదనపు కలెక్టర్ మధుమోహన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ద్వారా ఫర్నిచర్ రంగంలో శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని. హైదరాబాద్‌లో ఫర్నిచర్ రంగంలో స్కిల్ ఇండియా కార్యక్రమం కింద, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన 16 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారికి మూడు నెలల శిక్షణ ఇవ్వబడుతుంది. కోర్సు ఫీ: రూ. 5000 మాత్రమే. శిక్షణ కేంద్రం: ఎఫ్ ఎఫ్ ఎస్ సి సెంటర్ అఫ్ ఎక్సలెన్సీ , ఎన్ఎస్టిఐ అంబర్‌పేట్, హైదరాబాద్ మూడు నెలలపాటు ఇన్‌స్టాలేషన్ మరియు మెషీన్ ఆపరేషన్స్‌లో శిక్షణ పూర్తయిన తర్వాత, మల్టీనేషనల్ కంపెనీలలో ఆరు నెలల అప్రెంటీస్‌షిప్ అవకాశాలు లభిస్తాయన్నారు.కామారెడ్డి జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ సూచించారు.మరిన్ని వివరాలకు: 7673976699 ఈ నెంబర్ కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ మధుమోహన్ ఛాంబర్‌లో టాలెంట్ మేనేజర్ పి. అన విలాసిని , శిక్షకుడు విశ్వనాధ మోహన్ కరపత్రాన్ని అందించారు..

## శ్రీ సీతారామ దివ్య చరితం శీర్షిక - మంజుల పత్తిపాటి

తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ప్రతినిధి మార్చి 26: జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి,శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి; రఘువంశ తిలకుడైన రాముని హృదయరత్నమై,భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము!మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై;అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది,అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై!రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో,సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం, సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి మాయంకాక,సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను!అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ; ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో, దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె! శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము, చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము; భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు, పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యము చైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున, సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై; మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందు శ్రీ సీతారామ కల్యాణ కృత్యము సుగంభీరమై సాగుచుండగా, కరుణామయు! కటాక్ష కృపాప్రవాహావే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య! భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా, జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె! శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై, మంజుల కలమున్ కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై; భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా, సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె! శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు! రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, చరవాణి 9347042218 యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం.



## జిల్లా పాలనాధికారి ఆశీష్ సాంగ్వాన్ అధ్యక్షతన డీసీసీ / డిలీర్క్ సమావేశం

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: గురువారం మినీ సమావేశం మందిరం లో జిల్లాలో బ్యాంకింగ్ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన డీసీసీ/డిలీర్క్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. సభలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై అమలు పరిస్థితిని సమీక్షించారు. 30.12.2025న జరిగిన గత సమావేశం లో ఆమోదించబడ్డ వాటిపై తీసుకున్న చర్యల నివేదికను పరిశీలించి, అనేక రంగాలలో పురోగతి నమోదైనట్లు గుర్తించారు.వ్యవసాయ రంగంలో పంట రుణాలు, టర్మ్ రుణాలు, మౌలిక సదుపాయాల రుణాల మంజూరు, పునరుద్ధరణను వేగవంతం చేయాలని బ్యాంకులకు సూచించారు.ఎంఎస్ఎంఈ రంగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో రుణ మంజూరులో మెరుగుదల, స్వయం సహాయక బృందాల (షజ్) బ్యాంక్ అనుసంధానం కింద ఎంసీపీ ల అమలు పురోగతి షజ్ రుణాల కింద ఉన్న ఎన్ పి ఎ ఖాతాల రికవరీ కోసం సంయుక్త చర్యలు,ఎస్సీ /ఎస్టీ కార్పొరేషన్ల పథకాల కింద యూనిట్ల స్థాపనలో కొంత పురోగతి పెండింగ్‌లో ఉన్న వాటి లక్ష్యాలను చేరుకోవాలని మత్స్య, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కేసీసీ రుణ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. డీసీసీ/డిలీర్క్ సమావేశాలకు బ్యాంక్ కంట్రోలర్ల హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు:వార్షిక రుణ ప్రణాళిక 2025-26 లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకులు మరింత కృషి చేయాలని,ప్రాధాన్యతా రంగాలకు రుణ ప్రవాహాన్ని పెంచాలని, పెండింగ్ దరఖాస్తులు, ఎన్ పి ఏ ఖాతాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలనిబ్యాంకులు తమ డేటాను సకాలంలో సమర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.అన్ని శాఖలు బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీడీ టేకేదారులకు కమిషన్ రేటు పెంచాలి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమంలో పనిచేసే బీడి టేకేదారులకు కమిషన్ రేటు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు కోరారు. గురువారం కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టేకేదారులు బీడీ పరిశ్రమలో యజమానులు, కార్మికులకు మధ్య వారధిగా వుంటూ కార్మికులు చుట్టిన బీడీలను సేకరించి బీడీ సెంటర్లలో అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. తెలంగాణ జిల్లాలలోని దేశాయ్ బ్రదర్స్ బీడీ, టెలిఫోన్ బీడీ, శివాజీ బీడీ, చార్ బాయ్ బీడీ, సీజే పటేల్ బీడీ, ఠాగూర్ బీడీ, హెచ్చి బీడీ తదితర 14 బ్రాండ్ కలిగిన బీడీ పరిశ్రమల్లో దాదాపు 20,000 మంది బీడీ టేకదారులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి వెయ్యి బీడీలకు 22 కమిషన్ మాత్రమే యజమానులు చెల్లిస్తారని, మిగతా ఎలాంటి బెన్ ఫిట్స్ లేవని అన్నారు. వీరికి పెరుగుతున్న ఎగుమతి దిగుమతి చార్జీలు, పెరిగిన పెట్రోల్ ధరలకు అనుకూలంగా గిట్టుబాటు కావడం లేదన్నారు. కంపెనీ యజమానులు వివిధ కోతల పేరుతో వీరి కమిషన్ నుండి ముందుగానే కోత విధిస్తున్నారని తెలిపారు. బీడీ టేకేదారులు తమ సొంత వాహనాలపై పల్లెల నుండి పట్టణాలకు బీడీల గంపలను చేరవేస్తున్న సమయంలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి వీరికి పిఎఫ్, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. డిపాజిట్ డబ్బులు జాయింట్ ఖాతాలో ఫిక్స్ డిపాజిట్ చేసి, వచ్చే వడ్డీ రూపాయలను టేకేదారులకు ఇవ్వాలని కోరారు. బీడీ లేబర్ లైసెన్సు, సెంట్రల్ ఎక్సైజ్ ఫీజులు తదితర ఖర్చులు బీడీ యజమానులే చెల్లించాలని కోరారు. పతి సంవత్సరంకు ఒకసారి కమిషన్ రేట్ పెంచుతూ అగ్రిమెంట్ చేయాలని , నాన్ పిఎఫ్ బీడీ కార్మికులకు నూతనంగా పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీఅనంతరం బీడీ పరిశ్రమ యజమానుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జితేంద్ర భాయ్, ధర్మేంద్ర గాంధీలకు టేకేదార్ల డిమాండ్ల పత్రం అందజేశారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు, ఏఐటీయూసీ వివిధ జిల్లాల నాయకులు బి.గోవర్ధన్, అయ్యవార్ల లక్ష్మణ్, అనుమల్ల గంగాధర్, ఆరే రంగారెడ్డి, భాను ప్రసాద్, కె.వి.అనసూయ, ఎండి ముక్రం,.కొక్కుల శాంత ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



ఖమ్మం ,మార్చి 26 (తెలంగాణ కెరటం): నేడు నిర్వహించనున్న శ్రీరామనవమి మహోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లు మరియు ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిమిషానికో ప్రణాళిక (మినిట్ టు మినిట్ షెడ్యూల్) ప్రకారం అధికారులు సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగిన ప్రాంతం నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాలను, దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు నిర్వహించనున్న భూమి పూజా కార్యక్రమాన్ని, అనంతరం మిథిలా స్టేడియంలో జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ, వీఐపీ కదలికలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. అన్ని మార్గాల్లో బ్యారికేడ్లు, సెక్యూరిటీ చెక్‌పోస్టులు, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా మిథిలా స్టేడియంలో ఎస్ఎల్ఆర్ (సెక్యూరిటీ లియాజన్ రివ్యూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వివిధ శాఖల అధికారులకు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు అధికారులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు పోలీసు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన (హెచ్ ఎల్ ఓ) కార్యక్రమం నిర్వహణపై గురువారం కలెక్టరేట్ సమావేశం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: మందిరంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2026 మే 11 నుండి గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర శిక్షణ ఇవ్వబడుతున్నదని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులకు గత మూడు రోజులుగా అవగాహన కల్పించబడినట్లు పేర్కొన్నారు. సెన్సస్--2027 పనులలో భాగంగా ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా యాప్‌ల వినియోగం, గృహ గణనలో ఉండే 34 ప్రశ్నలపై సంపూర్ణ జ్ఞానం కలిగి ఉండడం అవసరమని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో సీపీ ఓ రఘునందన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో వైద్యురాలు డా. స్వాతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్ తో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వహణ, వైద్య సేవలను పరిశీలించారు. శిబిరంలో గైనకాలజీ డా.మాధవి, పీడియాట్రిక్స్ డా.భూమేశ్వర్, నేత్ర వైద్య నిపుణులు డా.నేహా తబ్సామ్, డా.స్వాతి లక్ష్మణ్ లు వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్ విభాగంలో డా.నివేదిత, దంత వైద్య విభాగంలో డాక్టర్. లక్ష్మీ రోగులను పరీక్షించి చికిత్స అందించారు. స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత.గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్, హెల్త్ ఎడ్యుకేటర్లు తులసి రమణ, ధనుంజయ, పీహెచ్‌ఎం ఎంఏ.మాజీద్, ల్యాబ్ టెక్నీషియన్లు రమ్య, సాజీద్ అలీ, కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ఎస్కే మేనేజర్ సంతోష్, ఎన్జీవో ప్రతినిధులు నాగరాజు, శంకర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## హైకోర్టు ప్రెసిడెంట్ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కును వినియోగించుకున్న హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్



తెలంగాణ కెరటం మార్చి 26 పటాన్ చెరువు ప్రతినిధి హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు న్యాయవాద వర్గాల్లో అత్యంత కీలకమైనవిగా భావించబడుతున్నాయి. ఈ ఎన్నికల ద్వారా సంఘానికి నాయకత్వం వహించే ప్రతినిధులను ఎన్నుకోవడం మాత్రమే కాకుండా, న్యాయవాదుల సమస్యలు, సంక్షేమం మరియు వృత్తిపరమైన అభివృద్ధికి దారితీసే నిర్ణయాలు తీసుకునే బాధ్యత కూడా నిర్ణయించబడుతుంది. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు తన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నారు. ఓటు వేయడం ద్వారా న్యాయవాదుల ఐక్యతకు ప్రజాస్వామ్య విలువలకు తన మద్దతును తెలియజేశారు. అదేవిధంగా న్యాయవాదుల దీర్ఘకాల పోరాట ఫలితంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ బిల్లు ద్వారా న్యాయవాదులకు రక్షణ కల్పించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు పడినందుకు సహచర న్యాయవాదులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ న్యాయవాదుల ఐక్యత, పట్టుదల పోరాటమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం మరియు హక్కుల సాధనలో నిరంతర కృషి ద్వారానే న్యాయవ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఒక వైపు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం మరో వైపు సాధించిన విజయాలను సంబరంగా జరుపుకోవడం ద్వారా న్యాయవాదుల ఆత్మవిశ్వాసం ఐక్యత మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు.

## ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆత్మీయ ఆతిథ్యం - బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి నివాసంలో తేనేటి విందు



తెలంగాణ కెరటం మార్చి 26 మున్సిపాలిటీ పటాన్ పటాన్చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి దంపతులు తమ నివాసంలో 'తేనేటి విందు' ఏర్పాటు చేసి ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ ఆదేశించారు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): కేజీబీవీ బాలికల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్,జిసిడిఓ శోభారాణి లతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వంటగది మరియు ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి, బాగా సిద్ధమై పరీక్షలను మంచిగా రాయాలని ప్రోత్సహించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, పరీక్షలు అంటే భయపడ కాకూడదని సూచించారు.పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, పాఠశాలకు అవసరమైన అంశాలపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.బాలికల సంరక్షణ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్త హీనత తో బాధపడే విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఏఎన్ఎంలు ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించకుంటే రక్తహీనతకు గురవుతారని, అందుకు ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రమేష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి, ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు ఉన్నారు.

## భక్తులకు అసౌకర్యం లేకుండా సలేశ్వరం జాతర ఏర్పాట్లు

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోని నల్లమల అడవి లో వెలసిన లింగమయ్య స్వామి ఆలయంలో జరగనున్న సలేశ్వరం జాతరకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగే ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులతో కలిసి నల్లమల అటవీ ప్రాంతాన్ని సందర్శించి, జాతర ఏర్పాట్లు మరియు ట్రెక్కింగ్ మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అడవిలోని క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం సలేశ్వరం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి మరింత రద్దీ ఉండే అవకాశముందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం తాగునీటి సరఫరా, వైద్య సేవలు, తాత్కాలిక శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అడవి మార్గాల్లో దర్శనానికి వచ్చే భక్తుల కోసం స్పష్టమైన మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచనలు ఉంచడం, అవసరమైన చోట్ల సిబ్బందిని నియమించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తను నియంత్రించే చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు వైద్య బృందాలు, అత్యవసర సేవల సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాల నివారణ కోసం ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ముఖ్య ప్రాంతాల్లో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేసి సమాచారం అందించేలా చూడాలని, పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఎవరైనా తప్పిపోయిన సందర్భంలో వెంటనే గుర్తించి కుటుంబ సభ్యులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో స్వామి దర్శనం కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. రాబోయే వేసవి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో తాగునీటి సరఫరాను విస్తరించడంతో పాటు చల్లని నీడ కల్పించే శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు తాత్కాలిక షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేయడం, సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. మహిళలు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి ప్రత్యేకంగా నీటి సరఫరాతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించినారు. సలేశ్వరం జాతర నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గర్భిణీ మహిళలు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న భక్తులు జాతరకు రాకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నల్లమల అడవిలోని కఠినమైన ట్రెక్కింగ్ మార్గాలు, ఎత్తైన ప్రదేశాలు, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులు ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ఈ సూచనలు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందుబాటులో ఉన్నప్పటికీ, ఇలాంటి వర్గాల భక్తులు జాగ్రత్తగా ఉండడం మంచిదని అన్నారు. ఇతర భక్తులు కూడా ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జాతరకు హాజరుకావాలని సూచించారు. భక్తులందరూ సురక్షితంగా ఉండటం ప్రధాన లక్ష్యమని, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ స్వామి దర్శనం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు .

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26 .సూర్యాపేట పట్టణంలోని కేసారం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల కోసం నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లలో మౌళిక సదుపాయలు అయిన తాగునీరు, విద్యుత్ మొదలైన సదుపాయాలను నెల రోజుల్లో పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ఆదేశించారు. వాటర్ ట్యాంక్ లకు కనెక్షన్ల పనులు పూర్తి చేసి నీటిసరఫరా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధార్థ, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల ఎన్నికల నిర్వహణ అధికారుల నియామకం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : కోరుట్ల పట్టణంలోని కోర్టులో గురువారం బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ 2026-27 నూతన కార్యవర్గంకు ఎన్నికలకు ప్రధాన ఎన్నికల అధికారిగా, సీనియర్ న్యాయవాది ఎండి ముబీన్ పాషా, ఎన్నికల అధికారులుగా గోసికొండ సురేష్, చింత సూర్య నారాయణ ప్రసాద్, ఎన్నికయ్యారు. ఈ నెల 27,న నోటిఫికేషన్ విడుదల, 28,29,న నామినేషన్ ల స్వీకరణ, 30,న నామినేషన్ల పరిశీలన, 31,న ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని, ఏప్రిల్ 04,న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు ముబీన్ పాషా, గోసికొండ సురేష్, చింత సూర్య నారాయణ ప్రసాద్ తెలిపారు.

## పోరుమల్లలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి, గృహప్రవేశాలు, నర్సరీ ప్రదేశం, డ్రైన్ ఎండ్ సాక్‌పిట్ స్థలాన్ని ఎంపిడివో చౌడారపు గంగాధర్ స్థానిక సర్పంచ్, పంచాయతీ సెక్రటరీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..గ్రామంలో నిర్మాణ దశలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి, గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు. బిల్లుల విషయంలో ఆలస్యం అయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరుమల్ల గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న, సెక్రటరీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి..



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాల పట్ల, ప్రయాణికుల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమనించడం టాక్సీ డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో నిదానంగా నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించవద్దు అని తెలిపినారు. వాహనాలలో ప్రయాణికులు ఏవైనా వస్తువులు మర్చిపోతే బాధ్యతగా వారికి అందజేయాలని లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల ఎదుటివారికి అవగాహన కల్పించడంలో బాధ్యతగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా గమనించాలి సూచించారు. నియమ నిబంధనలు పాటించినట్లయితే కేసులు నమోదయితాయని హెచ్చరించారు.

## పోలీస్ సిబ్బందికి ఆర్థిక బాసటగా పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్ స్టోర్- జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 26 .జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న కాప్స్ మార్ట్ సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన పప్పు దినుసుల, ఎలక్ట్రానిక్ వస్తువుల విభాగాన్ని ఈరోజు ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ప్రారంభించి మాట్లాడారు. పోలీస్ సబ్సిడరీ సెంట్రల్ క్యాంటీన్ పోలీస్ సిబ్బంది యొక్క ఆర్థిక అవసరాలకు బాసటగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సెంట్రల్ క్యాంటీన్ సిబ్బంది సద్వినియోగం చేసుకుంటున్నారని దీని ద్వారా పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రతినెల సుమారుగా 5000 రూపాయల వరకు ఆదా అవుతుందని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని సిబ్బంది అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. ఈ సబ్సిడరీ సెంట్రల్ పోలీస్ కాంటీన్ నందు వస్తువులు బయట వ్యాపార సముదాయాలతో పోలిస్తే చాలా తక్కువ రేట్లకు సిబ్బందికి అందిస్తున్నామని అన్నారు. పోలీస్ సిబ్బంది ఈ సబ్సిడరీ క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ క్యాంటీన్ ద్వారా మరిన్ని వస్తువులను సౌకర్యాలను సిబ్బందికి అందించడానికి కృషి చేయాలని క్యాంటీన్ నిర్వహణ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, ఆ రైలు ప్రవీణ్, జానయ్య, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, స్పెషల్ పార్టీ ఆర్ఎస్సై అశోక్, కాంటీన్ నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

## తలమడ్ల ప్రాథమిక పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ నుంచి ఫర్నిచర్ విరాళం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26: కామారెడ్డి:రాజంపేట మండలం తలమడ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ వారు సుమారు రూ. 2.5 లక్షల విలువైన ఫర్నిచర్ మరియు ఇతర సామగ్రిని విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ గౌడ్ అభ్యర్థన మేరకు ఈ సహాయం అందింది.ఈ సందర్భంగా గ్రూప్ మేనేజ్‌మెంట్ తరఫున జీఎం సుధాకర్ రెడ్డి చొరవతో 24 డ్యూయల్ డెస్కులు, 5 క్లాస్‌రూమ్ టేబుల్స్, ఒక కంప్యూటర్, ప్రింటర్ (స్కానర్, జిరోక్స్ సదుపాయంతో), ఒక ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్, 10 ఆఫీస్ కుర్చీలు పాఠశాలకు అందజేశారు.ఈ సేవా కార్యక్రమం పట్ల గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ అధినేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ జీఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్లు ఒబ్లేష్, శివకుమార్, శ్రీనివాస్‌లకు గ్రామస్థుల తరఫున, పాఠశాలల తరఫున సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణాల లక్ష్మి జగదీష్, ఉపసర్పంచ్ నర్మల వెంకట్, మండల విద్యాధికారి పూర్ణచందర్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మండల విద్యాధికారి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వీరారం గ్రామ సర్పంచ్ గుండె రాములు ఘన సన్మానం



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి , మార్చి26 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం గ్రామ సర్పంచ్ గుండె రాములు ఘన సత్కారం వీరారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా గుండె రాములు ( ఆర్.ఎం.పి ) గారిని వారి గురువు డా. రామడుగు వేణుగోపాల్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో, గురువు–శిష్య సంబంధానికి ప్రతీకగా ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా డా. రామడుగు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, గుండె రాములు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ, నిస్వార్థంగా సేవ చేయడం వల్లనే ఆయనను గ్రామ ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకున్నారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా ఆయన మరింత కృషి చేసి, వీరారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గుండె రాములు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గురువు ఆశీర్వాదం తనకు మరింత శక్తిని ఇస్తుందని, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబ సమస్య తన సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి శిష్యులు ఏర్జర్ల గ్రామానికి చెందిన శానం మల్లేశం ( ఆర్.ఎం.పి ), క్రిష్ణ (బ్యాంక్) తదితరులు పాల్గొని గుండె రాములు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్నవారు అందరూ ఆయనకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## “ఉజ్వలమైన ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.”

తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు.. తల్లిదండ్రుల కళలను పిల్లలకు నెరవేర్చాలి. కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఆసక్తి ఉండాలి. విద్యార్థులు ప్రణాళిక పెట్టుకుని లక్ష్య సాధనకు ముందుకెళ్లాలి. ఉజ్వలమైన, ఉన్నతమైన లక్షాలను ఎంచుకుని నిరంతరం కృషి చేస్తే మంచి విజయాలు వస్తాయి, పాఠశాలలు దేవాలయాలు, తరగతి గదులు ప్రయోగశాలలు వీటిని సద్వినియోగం చేసుకోవాలి అని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధి దురాజుపల్లి గ్రామం వద్ద ఉన్న ఎం.ఎస్.ఆర్ సెంట్రల్ స్కూల్ నందు చివ్వెంల పోలీసులు, షీ టీమ్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ – అలైవ్ అవగాహన కార్యక్రమం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి, మంచి లక్ష్యాలు ఎంచుకోవడం, ప్రణాళికతో చదువుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం, రోడ్డు భద్రత, సైబర్ మోసాలు లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. మంచి ప్రణాళిక పెట్టుకుని చదవాలి అన్నారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం ప్రధాన సమస్యగా ఉన్నాయి వీటి నిర్మూలనకు పోలీసు శాఖ కృషి చేస్తుంది యువత, పౌరులు భాగస్వామ్యం కావాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం, రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు మరణించకుండా సురక్షితంగా గమ్యం చేరడం, రోడ్డు భద్రతా నియమాలు తెలియజేయడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహాఉద్యమం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదు అనేది పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదం, నేరము అన్నారు.



రోడ్డు భద్రత గురించి తల్లిదండ్రులకు పిల్లలకు వివరించి సేఫ్టీ డ్రైవింగ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ పట్ల చైతన్య వంతం చేయాలని అన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే రోడ్డు ప్రమాదాలకు గురౌతారు, రోడ్డు పై వెళ్ళేటప్పుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, డిఫెన్సివ్ వాకింగ్ చేయాలి రోడ్డుపై చుట్టూ ఉన్న పరిసరాలు, ప్రమాదాలు, అడ్డంకులు గమనిస్తూ ముందుకు వెళ్లాలి అన్నారు. రోడ్డు దాటే క్రమంలో జాగ్రత్తగా ఉండాలి అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు. హెల్మెట్ ధరించాలి, సీటు బెల్టు పెట్టుకోవాలి అని అన్నారు. దేశ రక్షంలో చనిపోతే వారికంటే రోడ్డు ప్రమాదాలలో చనిపోయే వారి సంఖ్య ఎక్కువ అని గుర్తు చేశారు. డ్రగ్స్ బారిన పడి యువత అనారోగ్యం పాలు అవుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు, డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడవద్దు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. సమాజంలో డ్రగ్స్ అనేక రకాల రూపంలో దొరుకుతున్నాయి, దీనిని నిర్మూలించాల్సిన భద్రత యువతపై ఉన్నది దీని సమాచారం పోలీసు వారికి తెలియజేయాలి అని కోరారు.సాంకేతికత అభివృద్ధి చెందిన కొద్దీ సైబర్ మోసగాళ్లు కొత్త తరహాలో ప్రజలను మోసగించి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారు, అపరిచితులు ఏదైనా బహుమతులు ఉన్నాయని ఆశ చూపితే అత్యాశకు పోవద్దు వ్యక్తిగత సమాచారం అపరిచితులకు ఇవ్వవద్దని సూచించారు.

ఇంటర్నెట్ నందు నకిలీ వెబ్సైట్ దర్శనమిస్తున్నాయని వాటిల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకున్నట్లయితే అవి సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లి ఆర్థిక నష్టాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవడంలో సామాజిక మాధ్యమాలు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ వాట్సప్ వంటివి వినియోగించేటప్పుడు నకిలీ వాటిని గుర్తించాలని వీటికి వచ్చే సందేశాలను అనుసరించి పెట్టుబడులు పెట్టవద్దని ఉద్యోగాలు ఇప్పిస్తామంటే డబ్బులు కట్టవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో షీ టీం, పోలీస్ కళా బృందం వారు విద్యార్థుల రక్షణ, సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, షీ టీం ఎస్సై నీలిమ, ఎమ్మెస్సార్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## సాదాబైనమా, భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26 .జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనామ, భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీసీ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్ లతో పెండింగ్ సాదాబైనమా, భూభారతి, భూ సమస్యలపై వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలుదారు, అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకునేలా జీవో 76ను జారీ చేసినట్లు తెలిపినారు.సాదా బైనామా ద్వారా భూములు అమ్ముకునే సమయంలో అమ్మే వ్యక్తి రికార్డు నందు నమోదు కలిగి ఉండాలని, అదే విదంగా పట్టా భూములను మాత్రమే ప్రాసెస్ చేయాలని సూచించారు. వీటితో పాటు భూమి మీద పొజిషన్ తో పాటు, 5ఎకరాల లోపు భూములు కలిగివున్న వారికీ మాత్రమే పరిష్కరించాలన్నారు. నోటీస్ జారీ చేసి 30 రోజులు పూర్తి అయిన వాటిని పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంచనామా చేయాలని తెలిపారు. చాలన్ కట్టే ముందు ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు సరిచేసుకోవాలని ఆదేశించారు. సాదా బైనమా దరఖాస్తులకు పరిష్కారం తొందరగా పూర్తి చేసి అర్హులైన వారికి 13 (బి) పట్టాలను జారీ చేయాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కారం చూపాలని, అలాగే కోర్టు కేసులు, హైకోర్టులో నమోదైన కేసులకు విధిగా జవాబు ఇవ్వాలన్నారు. అదే విదంగా స్లాట్స్ బుకింగ్ క్యాన్సిల్ చేసుకున్న వారికి రీ పేమెంట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ కింద ఎలక్షన్ మ్యాపింగ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఫారం – 6,7,8 పెండింగ్ లేకుండా చూడాలని, అదే విదంగా మరణించిన ఓటర్లను జాబితా నుండి తొలగించాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపరెంటెంట్లు సాయిగౌడ్, శ్రీలత, సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు నిండుగా ఉన్నాయి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (హ్రా+) కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా వ్యవస్థ ఎక్కడా ఆగిపోలేదని. జిల్లా అవసరాలకు మించి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు భయాందోళనలతో ఒక్కసారిగా బంకులకు రావడంతో సాధారణం కంటే 03 రెట్లు విక్రయాలు పెరిగాయని, దీనివల్ల కొన్ని చోట్ల తాత్కాలికంగా ‘నో స్టాక్’ బోర్డులు కనిపిస్తున్నాయి తప్ప, ఇంధన కొరత లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ను డబ్బాలలో నిల్వ చేయడం నిబంధనల ప్రకారం నేరం అని, ఇది అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. బ్లాక్ మార్కెట్ కు పాల్పడినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మకండి. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, అత్యవసర సేవలు (అంబులెన్సులు), డాక్టర్లు, రైతులు మరియు సరుకు రవాణా వాహనాలకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని ఇంధన సరఫరాలో ఎలాంటి లోపం లేదని అన్నారు. పౌరసరఫరాల శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి26 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి. ఈ సమావేశంలో రానున్న వేసవి కాలంలో గ్రామపంచాయతీలలో త్రాగునీటికి ఇబ్బంది రాకుండా వెంటనే ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లలో పురోగతి సాధించాలని ఎక్కువ మొత్తంలో వెంటనే గృహప్రవేశాలు జరిపించాలని తెలియజేయడం జరిగింది. ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించని వారి ఇళ్ళను రద్దు చేస్తూ వారి స్థానంలో ఇందిరమ్మ కమిటీ ద్వారా కొత్త ప్రపోజల్స్ పంపాలని ఆదేశించడం జరిగింది. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని కోరడం జరిగినది. ఉపాధి హామీ ఫేషియల్ అటెండెన్స్ పై అవగాహన కల్పించడం జరిగినది. ఎక్కువ మొత్తంలో ఉపాధి హామీ కూలీలు పనికి హాజరయ్యేలా చూడవలెనని కోరడం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీఓ సోంలాల్, మిషన్ భగీరథ ఏఈలు హాథిరాం, అవినాష్ రెడ్డి, ఈజీఎస్ కేపీఓ భీమ్లా నాయక్ ఈసీ నెహ్రూ, టీఏలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

## కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

తెలంగాణ కెరట నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే నాలుగు లేబర్ కోడ్స్ విధానం వెంటనే రద్దు చేయాలని, కార్మిక ఉద్యమాల పట్ల మోడీ నిరంకుశ వైఖరి నశించాలని, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూరపాటి రమేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో సిఐటి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు,ప్రతిపక్షాల అభ్యంతరాలు బేఖాతర్ చేస్తూ 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిన మోడీ నిరంకుశ వైఖరి నశించాలని, కార్మిక సంఘాలు ప్రతిపక్షాల మాట ఏమాత్రం వినకుండా దుర్మార్గమైన చట్టాలను తీసుకురావడం కార్మిక ఉద్యమాల పట్ల మోడీ నిరంకుశ వైఖరి అలంబిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేకత్యాగాలు,ఆందోళనలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిపి.ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతం చేసేదాని కోసం ఏప్రిల్ ఒకటి నుంచి కార్మిక లేబర్ కోడుల అమలు భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు కోడ్లు తీసుకురావడం జరిగిందని,సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందనే వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని,ఫలితంగా పారిశ్రామిక వర్గాలు, కార్పొరేట్లు శ్రమశక్తిని యథేచ్ఛగా దోచుకొనేందుకు మార్గం సుగమం చేసినట్టు అవుతోంది ఆయన అన్నారు. మరొకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా మూడు నెలలు నాలుగు నెలలు వేతనాలు పెండింగ్లో ఉంచుతూ కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆయన




అన్నారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ నిర్వహిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు.మరొకవైపు అమెరికా ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలతో ఇరాన్ పై గత 20 రోజులుగా కొనసాగిస్తున్న యుద్ధంలో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్న ట్రంప్ మాత్రం ప్రపంచాన్ని అంతా తన గుప్పిట్లో ఉంచుకోవాలని, కుటిల ప్రయత్నాల్లో భాగంగా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. దీనివల్ల భారత దేశంలో ఇంధనం కొరత ఏర్పడి సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కనీసం యుద్ధాన్ని నివారించడంలో మోడీ విఫలమయ్యారని ఆయన అన్నారు. కనీసం 20 రోజులుగా యుద్ధం కొనసాగిస్తున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాలపై మోడీ కనీసం ఒక్క మాట కూడా మాట్లాడకుండా మోడీ మౌనంగా ఉన్నాడని ఆయన అన్నారు. అందులో భాగంగా భారతదేశ ప్రధానమంత్రి మోడీ నన్ను సంతోషంగా ఉంచడం లేదని ట్రంప్ చెప్పడం భారతదేశ దేశం యొక్క విలువలను అమెరికాకు దాసోహం చేశాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా అమెరికా హిజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని దానికోసం నరేంద్ర మోడీ దౌత్య మార్గం అవలంబించి యుద్ధాన్ని నివారించడానికి కోసం ప్రయత్నాలు చేయాలని లేకపోతే గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగి సామాన్య ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని దీని మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు ఇప్పటికీ పెరిగి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే రాష్ట్రంలో అనేక పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, శివ వర్మ దశరథం పాల్గొన్నారు.

## జిల్లాలో పశువైద్య సేవల బలోపేతానికి ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26. – ప్రతీ ఇంట్లో లాభాల పాడి వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం లక్ష్యం– – ?మెరుగైన వైద్యానికి కావలసిన అన్ని సౌకర్యాల ఏర్పాటు చికిత్స కన్నా నివారణ మేలన్న సామెత అనుసరించి పశువైద్యం ప్రజావైద్యం కన్నా ప్రాముఖ్యమని జిల్లాలో పశువైద్యసేవలు అభినందనీయం అని జిల్లా కలెక్టర్ తేజన్ నంద్ లాల్ పవార్ పశు వాద్యాధికారులను ప్రశంసించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించినపశు వాద్యాధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజన్ నందలాల్ పవార్ పాల్గొని మాట్లాడుతూ పశు ఆరోగ్యం, జాతి అభివృద్ధికి కృత్రిమ గర్భధారణ, ఆడదూడల కోసం లింగవిభజన వీర్యం వాడకం, వ్యాధుల నివారణకు టీకాలు మొదలు వినూత్నంగా జంతువులకు అత్యవసర వైద్యంతో పాటు ఆపరేషన్లు విరిగిన కాళ్ళకు రాడ్లు వేయడం, ఆర్థోపెడిక్ సర్జన్ల సహకారంతో కుక్కలకు వెన్నెముక ఆపరేషన్స్ తోపాటు ఈ మధ్య ఆంధ్రాలో కోడి పందాల్లో కాళ్ళు రెక్కలు విరిగి గాయాలైన పందెం కోళ్లకు కూడా మనజిల్లాలో వైద్యం అందించడం సంతోషంగా ఉందన్నారు. నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించిన శాఖ పశుసంవర్ధక శాఖ అని జిల్లాలో మరింత మెరుగైన సేవలతో పశుపోషకుల ఆదాయ మార్గాలను పెంచడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అవసరాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని పశు వైద్యశాలల్లో ప్రజా సమాచారం కోసం పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, ఆపరేషన్ పరికరాలకిట్లను అందిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పట్టణాల్లో వ్యాధిసోకిన పశువులను ఆసుపత్రికి తీసుకొచ్చి ఇంటి వద్ద దింపడానికి హైడ్రాలిక్ అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రతీ నియోజక వర్గానికి క్రిటికల్ ఆపరేషన్లకోసం ఆర్థోపెడిక్ సర్జరీ పరికరాల కిట్టు ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో పశుగ్రాసం





కొరత తీవ్రంగా ఉందని పశుగ్రాసం కొరత తీర్చడానికి కావలసినంత పశుగ్రాస విత్తనాలు అందిస్తామని, ఆసక్తి గల సమభావన సంఘాలతో పశుగ్రాసాలు పెంచి జిల్లాలో పశుగ్రాస బ్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోదాడ లో దాతల సహకారంతో పశు ఔషధ బ్యాంక్ ఏర్పాటుతో అనతికాలంలో పశుపోషకులకు రూ. కోట్ల అదనపు సంపద సృష్టించడం అభినందనీయమని జిల్లాలో ఇదే తరహాలో ఇతర పశువైద్యశాలల్లో పశు ఔషధ బ్యాంక్ ల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో 55 ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అడిగిన జిల్లా అధికారికి ఆ పోస్టు లను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. కోదాడ, చిలుకూరు ఆసుపత్రులకు అల్ట్రా సౌండ్ కలర్ డాప్లర్ స్కానింగ్ యంత్రాలకు నిధులు ఇచ్చామని 50 పశువైద్య శిబిరాలకు కూడా నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులకు కుర్చీ టేబుల్స్, ఉపాధిహామీలో పశువులకొట్టాల మంజూరీ తక్షణమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సమాజంలో నూటికి 98.7 శాతం ప్రజలు పశు ఉత్పత్తులైన పాలు, మాంసం, గుడ్లు ఆహారంగా తీసుకుంటున్నారని, వారంతా ఆరోగ్యంగా ఉండాలంటే పశు వైద్యం పటిష్టంగా ఉండాలని ఇక నుండి ఆకస్మిక తనిఖీలు చేపడుతామని తెలిపారు. అందరూ అంకిత భావంతో పని చేసి పశు ఆరోగ్యంతో పశుపోషకుల ఆదాయం పెంచి జిల్లాకి మంచి పేరు తేవాలని సూచించారు. సమావేశంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవ అధికారి డా బి శ్రీనివాసరావు అసిస్టెంట్ డైరెక్టర్ లు డా వెంకన్న డా పి పెంటయ్య , డా సత్యనారాయణ, డా బివిప్రసాద్ పశువైద్యులు పాల్గొన్నారు..

## సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలి సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్ల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి కూడా వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలని, అలాగే ష్ట్రీజూం://ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీఱ.అఅ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ ఉమాసాగర్ సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, ఎస్కెన్నార్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత, కళాశాల సిబ్బంది, కళా బృంద సభ్యులు, షి టీం, బరోసా టీం సిబ్బంది, సుమారు 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైష్ణవి కుటుంబానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో ఇటీవల భర్త చేతిలో దారుణ హత్యకు గురైన యూట్యూబర్ వైష్ణవి కుటుంబాన్ని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం పరామర్శించారు. వైష్ణవి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా వైష్ణవిని అత్యంత క్రూరంగా హత్య చేయడం సమాజానికే మచ్చ అని, ఇలాంటి ఘటనలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, కేసును వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలని, భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. బాధిత కుటుంబానికి విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. మాదాపూర్ మాజీ సర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ తో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## పట్టణ అభివృద్ధి మౌలిక సదుపాయాల విస్తరణ చేపట్టాలి




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 26): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో పట్టణ అభివృద్ధి మౌలిక సదుపాయాల విస్తరణ పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా రోడ్లో నిర్మాణం వివిధ దీపాల ఏర్పాటు వడ్డీ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ 2026–2027 బడ్జెట్ రూపొందించారు. ఈ సమావేశంమున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం పురపాలిక సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జిల్లా అడిషనల్ కలెక్టర్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి చైర్పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ రూపొందించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని పేర్కొన్నారు.

## మానవజన్మ అద్భుతమైంది విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26లి నరార్యాపేట: మానవజన్మ అద్భుతమైందని విద్యార్థిని, విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపటి పౌరుల నిర్మాణం వ్యాఖ్యాత, భారతదేశ ప్రఖ్యాత వక్త, శ్రీ వేణు కళ్యాణ్ ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి పెట్టి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్ని ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు ఎలా మార్గ నిర్దేశం చేయాలి, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ ద్వారా వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్, ఈద ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల శిక్షణ కార్యక్రమం ముగింపు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 : కోరుట్ల ఎంపిడివో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు గత 05 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడివో వోదెల రామకృష్ణ మాట్లాడుతూ..శిక్షణ కార్యక్రమంలో వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పంచాయతీకి సంబంధించిన పరిపాలనలో వారి పాత్ర, భాద్యతలపై శిక్షణ ఇచ్చి, వారికి సర్టిఫికెట్ లు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో రాజశేఖర్, టీఓటీలు అపర్ణ, పూజిత, రవీందర్, ఆదిరెడ్డి, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net